**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వారా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:272 | సోమవారం ,మే.04,2026 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2


## కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ రావు భేటీ..

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కేటీఆర్ భేటీ అయ్యారు.

ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న వారిద్దరూ ఆయనతో సమావేశమయ్యారు.



సిద్దిపేట: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కేటీఆర్ భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న వారిద్దరూ ఆయనతో సమావేశమయ్యారు. ఈనెల 6న వరంగల్‌లో రైతు సభ నేపథ్యంలో వీరి తాజా భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. సభలో ప్రసంగించాల్సిన పలు అంశాలపై ముగ్గురు నేతలూ చర్చిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం, రైతులు పడుతున్న ఇబ్బందులపై రైతు సభ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ వరంగల్ సభ తర్వాత తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా జిల్లాల వారీగా కలెక్టరేట్ల ముట్టడి, రహదారుల దిగ్బంధం అంశాలపై బీఆర్ఎస్ అగ్ర నేతలు కీలక చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. సమావేశం అనంతరం ఏయే అంశాలపై చర్చించారనే దానిపై మరింత స్పష్టత రానుంది.

## ధాన్యం కొనుగోలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఫెయిల్



- గత కొద్ది రోజులుగా రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయడాన్ని ప్రభుత్వం నిలిపి వేసింది.
- ఈ నేపథ్యంలో రైతులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మద్దతు ప్రకటించారు.

సిద్దిపేట, మే 03: రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెయిల్ అయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఆదివారం జిల్లాలోని మల్లారం వద్ద సిద్దిపేట-కరీంనగర్ రాజీవ్ జాతీయ రహదారిపై ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలనీ డిమాండ్

## కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలర్స్‌లో కాల్పుల ఘటన

దోపిడీ యత్నాన్ని అడ్డుకోవడంతో సిబ్బందిపై దుండగుల దాడి

ఈ ఘటనలో సేల్స్ మేనేజర్ సహా పలువురు ఉద్యోగులకు గాయాలు

ఘటనపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి

నిందితుల కోసం పోలీసుల గాలింపు, సీసీటీవీ ఫుటేజ్ పరిశీలన



హైదరాబాద్: కరీంనగర్‌లోని పీఎంజే జువెలర్స్‌లో జరిగిన కాల్పుల ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన జరిగిన కొన్ని నిమిషాల ముందే తాను అదే ప్రాంతంలో ఉన్నానని, తన కార్యాలయానికి సమీపంలోనే ఈ ఘటన జరగడం బాధాకరమని ఆయన అన్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించినట్లు

2లో..

## కేరళలో ఎగిరేది ఏ జెండా?

UDF అధికారం దక్కించుకుంటుందా?- LDF హ్యాట్రిక్ కొడుతుందా?

- 883మంది అభ్యర్థుల భవితవ్యం తేల్చనున్న ఓటర్లు
- కౌంటింగ్ విధుల్లో 15,464 మంది సిబ్బంది



ఢిల్లి : దక్షిణాదిలో ఎర్రకోటగా పేరొందిన కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై జాతీయ స్థాయిలో అందరి దృష్టి నెలకొంది. వరుసగా మూడోసారి అధికారం చేపట్టి రికార్డ్ సృష్టించాలని వాణఖీ భావిస్తుండగా 2024 లోక్‌సభ ఎన్నికలు, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు, ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో ఆత్మవిశ్వాసంతో ఉన్న ఖణఖీ సీఎం పీఠంపై గురి పెట్టింది. మరోవైపు కామ్రేడ్ల కోటలో ఉనికి చాటుకోవాలని చీణూ ఉవ్విళ్లూరుతోంది. 3 కూటములకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన ఈ ఎన్నికల ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అధికారం చేపడుతుందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాల మధ్య కేరళ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది. 140 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న పోలింగ్ జరిగింది. మొత్తం 2కోట్ల 71లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా 79.70శాతం మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. 883మంది అభ్యర్థుల భవితవ్యం సోమవారం ఉదయం 8గంటలకు మొదలయ్యే ఓట్ల లెక్కింపుతో తేలనుంది. ఎన్నికల సంఘం 43ప్రాంతాల్లో 140కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసింది. 140మంది రిటర్నింగ్ అధికారులు, 1,340 అదనపు మిగతా..2లో

## తమిళనాట మళ్లీ DMKకు పట్టంకట్టనున్నారా?



- లక్షా 25వేల మందితో మూడంచెల భద్రత ఏర్పాటు- అన్నాడీఎంకేకు నో ఛాన్స్
- డీఎంకే కూటమికే ప్రజలు పట్టం కట్టినట్లు ఎగ్జిట్ పోల్స్

ఢిల్లి : యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వెల్లడికి సమయం ఆసన్నమైంది. సోమవారం ఓట్ల లెక్కింపు కోసం

## బంగాల్ ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

- బంగాల్ ఎన్నికల ఫలితాలపై జాతీయస్థాయిలో ఆసక్తి-
- అధికార టీఎంసీ-బీజేపీ మధ్య హోరాహోరీగా సాగిన ప్రచారం
- టీఎంసీ-బీజేపీ మధ్య గట్టిపోటీ నెలకొన్నట్లు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు- ఆ 11 జిల్లాల్లో హై అలర్ట్

**ఆ 11 జిల్లాల్లో హై అలర్ట్**



ఢిల్లి : బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. హోరాహోరీ ప్రచారం, రికార్డు స్థాయి పోలింగ్, టీఎంసీ- బీజేపీ మధ్య గట్టిపోటీ నెలకొందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాల మధ్య సోమవారం ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు మొదలుకానుంది. నాల్గోసారి మళ్లీ అధికారం చేపట్టాలని అధికార టీఎంసీ భావిస్తుండగా, చరిత్రాత్మక విజయంతో బంగాల్ గడ్డపై తొలిసారి కాషాయ జెండా

## తిరుమలలో పెరిగిన రద్దీ.. ఏటీజీహెచ్ వరకు క్యూలైన్లు



వారాంతం కావడంతో తిరుమల కొండపై రద్దీ

శ్రీవారి సర్వదర్శనానికి 16 గంటల సమయం

శనివారం 91,005 మందికి శ్రీవారి దర్శనం

హుండీ ద్వారా రూ. 3.37 కోట్ల ఆదాయం

అమరావతి : వారాంతం కావడంతో తిరుమల క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. ఇవాళ ఆదివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపల ఏటీజీహెచ్ వరకు విస్తరించాయి. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి సుమారు 16 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు తెలిపారు. మిగతా..2లో

## సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు... రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ



ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపణ

సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘాటైన బహిరంగ లేఖ

జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్

10 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా

పథకానికి ఎసరు పెడుతున్నారని విమర్శ

విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్ : తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై రాజకీయ దుమారం చెలరేగింది. ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘాటైన బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో మిగతా..2లో

## బాబోయ్ 46.2 డిగ్రీలు... గూడూరులో భానుడి విశ్వరూపం



- గూడూరులో అత్యధికంగా 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- ముమ్మిడివరంలో భారీగా 72.7 మిల్లీమీటర్ల వర్షపాతం
- పలు జిల్లాల్లోని 27 మండలాల్లో వడగాలుల హెచ్చరిక
- ఉత్తరాంధ్ర, కోనసీమ, రాయలసీమ జిల్లాల్లో వర్ష సూచన
- ప్రజలు, రైతులు జాగ్రత్తలు పాటించాలని అధికారుల సూచన

## పాలకొల్లులో మంత్రి నిమ్మల సుడిగాలి పర్యటన..

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన


పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు సుడిగాలి పర్యటన చేశారు.



పాలకొల్లు, మే 03: పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు సుడిగాలి పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా పట్టణంలోని 1 నుంచి 15 వార్డుల పరిధిలో సుమారు రూ.3.8 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం. అర్హులైన పేదలందరికీ గృహాలు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నాం. వచ్చే జులై నాటికి మిగిలిన లబ్ధిదారులందరికీ టిడ్కో ఇళ్లను అందజేస్తాం. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయ నిధి ద్వారా 13 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందించాం' అని అన్నారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలను ప్రశంసించిన పీవీ సింధు

- ★ 'మ్యాజిక్ డ్రెయిన్స్' గ్రామీణ పారిశుద్ధ్యంలో విప్లవాత్మక మార్పు అని వ్యాఖ్య
- ★ సాధారణ డ్రెయిన్లతో పోలిస్తే 80 శాతం ఖర్చు ఆదా అవుతుందని వెల్లడి
- ★ పవన్ ముందుచూపుతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్ష




అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వినూత్న ఆలోచనలతో గ్రామీణాంధ్రప్రదేశ్ రూపురేఖలు మారుస్తున్నారని, మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

## తిరుమలలో పెరిగిన రద్దీ.. ఏటీజీహెచ్ వరకు క్యూలైన్లు

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం (మే 2) ఒక్కరోజే 91,005 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా 36,257 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారి హుండీ ఆదాయం రూ. 3.37 కోట్లుగా నమోదైంది. శుక్రవారంతో పోలిస్తే దర్శనానికి వచ్చిన భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో టీటీడీ అధికారులు క్యూలైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. దర్శనానికి ఎక్కువ సమయం పడుతున్నందున, భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది.

## బాబోయ్ 46.2 డిగ్రీలు...

## గూడూరులో భానుడి విశ్వరూపం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం విచిత్రంగా మారింది. ఒకవైపు భానుడు తన విశ్వరూపం చూపిస్తుంటే, మరోవైపు అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం నాడు నెల్లూరు జిల్లా గూడూరులో అత్యధికంగా 46.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండ తీవ్రతకు ప్రజలు అల్లాడిపోయారు. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఇదే రికార్డు. ఇదే సమయంలో ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో కూడా 46.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇందుకు పూర్తి భిన్నంగా, రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. ముమ్మిడివరంలో అత్యధికంగా 72.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, కాత్రేనికోనలో 57.7 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. దీంతో ఒకే రాష్ట్రంలో ఎండ తీవ్రత, భారీ వర్షాలు అనే రెండు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి.

### రేపటి వాతావరణం ఇలా..

సోమవారం (మే 4) కూడా ఇదే తరహా వాతావరణం కొనసాగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విజయనగరం, మన్యం, పోలవరం, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లోని 27 మండలాల్లో వడగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మరోవైపు కాకినాడ, అనకాపల్లి, కోనసీమ, ఉత్తరాంధ్రతో పాటు చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం సమయంలో రైతులు, పశువుల కాపరులు చెట్ల కిందకు వెళ్లవద్దని అధికారులు సూచించారు.

## కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ రావు భేటీ..

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కేటీఆర్ భేటీ అయ్యారు.

ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న వారిద్దరూ ఆయనతో సమావేశమయ్యారు.

సిద్దిపేట: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కేటీఆర్ భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న వారిద్దరూ ఆయనతో సమావేశమయ్యారు. ఈనెల 6న వరంగల్‌లో రైతు సభ నేపథ్యంలో వీరి తాజా భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. సభలో ప్రసంగించాల్సిన పలు అంశాలపై ముగ్గురు నేతలూ చర్చిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం, రైతులు పడుతున్న ఇబ్బందులపై రైతు సభ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ వరంగల్ సభ తర్వాత తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా జిల్లాల వారీగా కలెక్టరేట్ల ముట్టడి, రహదారుల దిగ్బంధం అంశాలపై బీఆర్ఎస్ అగ్ర నేతలు కీలక చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. సమావేశం అనంతరం ఏయే అంశాలపై చర్చించారనే దానిపై మరింత స్పష్టత రానుంది.

## కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలర్స్‌లో కాల్పుల ఘటన

కరీంనగర్ ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళితే, ఐదుగురు సాయుధ దుండగులు కస్టమర్ల రూపంలో జువెలరీ షాపులోకి ప్రవేశించారు. బంగారు ఆభరణాలు చూపించమని కోరారు. సిబ్బంది నగలు బయటికి తీయగానే, తుపాకులతో బెదిరించి దోపిడీకి యత్నించారు. సిబ్బంది ప్రతిఘటించడంతో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో సేల్స్ మేనేజర్‌తో పాటు ఇతర ఉద్యోగులు గాయపడ్డారు. గాయపడిన సిబ్బందిని, పోలీసు అధికారులను కలిసి వివరాలు తెలుసుకున్నట్లు బండి సంజయ్ తెలిపారు. క్షతగాత్రులకు ప్రాణాపాయం లేదని, మెరుగైన చికిత్స కోసం వారిని హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ పోలీసులు తక్షణమే స్పందించారని, పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో నిందితుల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారని వివరించారు. సీసీటీవీ ఫుటేజీని విశ్లేషిస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారని, నిందితులను పోలీసులు త్వరలోనే పట్టుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు చేయడంలో

## రేవంత్ ప్రభుత్వం ఫెయిల్

చేస్తూ రైతులకు మద్దతుగా హరీశ్ రావు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. 28 రోజులుగా వడ్లు కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. పొద్దుతిరుగుడు, మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని రైతులు చెబుతున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని గుర్తు చేశారు. వడ్లు పండించిన రైతులను ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వడ్లు కొన్నట్లే.. ప్రస్తుతం కూడా వాటిని కొనుగోలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్లు ప్రారంభించినా.. ధాన్యం కొనుగోలు జరపడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్లు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. వడ్లు కొనుగోలు కోసం ఆందోళన చేస్తున్న రైతులు వడదెబ్బ కారణంగా వరి కుప్పలపై చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలను పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి రైతుబిడ్డ కాదని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

## తమిళనాట మళ్లీ DMKకు పట్టంకట్టనున్నారా?



రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి ఎన్నికల్లో అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకేతో పాటు ప్రముఖ నటుడు విజయ్ పార్టీ 'టీవీకే' రంగంలోకి దిగడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. డీఎంకేకు ప్రజలు మళ్లీ పట్టంకట్టనున్నారా? లేక ప్రతిపక్ష అన్నాడీఎంకే మళ్లీ పుంజుకుంటుందా? లేదా విజయ్ సరికొత్త చరిత్ర లిఖించనున్నారా? ఈ ప్రశ్నలకు సోమవారమే జవాబు దొరకనుంది. ఏప్రిల్ 23న తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ ముగిసింది. 4 వేల 23 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంలలో ఓటర్లు నిక్షిప్తం చేశారు. సోమవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లతో కౌంటింగ్ ప్రారంభమవుతుంది. సరిగ్గా 8 గంటల 30 నిమిషాలకు ఈవీఎంల లెక్కింపు మొదలవుతుంది. ఈవీఎంల కోసం ప్రత్యేకంగా 234 కౌంటింగ్ హాళ్లను సిద్ధంచేశారు. పోస్టల్ బ్యాలెట్లు, ఇంటి నుంచి (జూహ్‌దీ) ఓట్లను లెక్కించేందుకు మరో 240 హాళ్లు కేటాయించారు. మొత్తం 3వేల 324 కౌంటింగ్ టేబుళ్లపై ఓట్ల లెక్కింపు కొనసాగనుంది. ప్రతి నియోజకవర్గానికి ఒకరు చొప్పున మొత్తం 234 మంది కౌంటింగ్ అబ్జర్వర్లను ఈసీ నియమించింది. 4వేల 624 మంది మైక్రో-అబ్జర్వర్లు, 10వేల 545 మంది కౌంటింగ్ సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు.

### లక్షా 25వేల మందితో మూడంచెల భద్రత ఏర్పాటు

కౌంటింగ్ రోజు అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏకంగా లక్షా 25వేల మందితో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. మొదటి అంచెలో కౌంటింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో పోలీసులు, రెండో అంచెలో కౌంటింగ్ కేంద్రం ద్వారాల వద్ద స్టేట్ ఆర్మ్‌డ్ పోలీసులు ఉంటారు. మూడో అంచెలో కౌంటింగ్ హాళ్ల లోపల, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ పహారా ఉంటుంది. 65 సీఏపీఎఫ్ కంపెనీలను ఈసీ రంగంలోకి దించింది. చరిత్రలో తొలిసారిగా అనధికారిక వ్యక్తులు కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించకుండా అడ్డుకోవడానికి ఈసీ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇంటి×చీటి ద్వారా జారీ చేసిన క్యూఆర్ కోడ్ ఆధారిత ఫోటో ఐడెంటిటీ కార్డులను తప్పనిసరి చేసింది.

## ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనలను ప్రశంసించిన పీవీ సింధు

### మొదటి పేజి తరువాయి

ఆయన ప్రవేశపెట్టిన 'మ్యాజిక్ డ్రెయిన్స్' పథకం పల్లెల్లో పారిశుద్ధ్య విప్లవానికి నాంది పలికిందని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు కొనియాడారు. పవన్ కల్యాణ్ 20 నెలల పాలనపై తన అభిప్రాయాలను పంచుకుంటూ విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో, గ్రామీణ ప్రాంతాల్లోని మురుగునీటి సమస్యకు ఈ పథకం ఒక అద్భుతమైన పరిష్కారమని ఆమె అభివర్ణించారు. ఈ సందర్భంగా పీవీ సింధు మాట్లాడుతూ, "పాలనా వ్యవహారాలలో కొత్తే అయినా, పవన్ కల్యాణ్ గారు వినూత్న కార్యక్రమాలతో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. మన దేశంలో అధిక శాతం ప్రజలు గ్రామాల్లోనే నివసిస్తున్నారు. అయితే, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, ముఖ్యంగా మురుగునీటి పారుదల వ్యవస్థ పెద్ద సవాలుగా ఉంటుంది. ఈ




సమస్యకు పవన్ కల్యాణ్ గారు 'మ్యాజిక్ డ్రెయిన్స్' రూపంలో ఒక చక్కటి, శాశ్వత పరిష్కారాన్ని కనుగొన్నారు" అని అన్నారు. మ్యాజిక్ డ్రెయిన్స్ పనితీరును వివరిస్తూ, "ఇళ్ల నుంచి వెలువడే మురుగు నీటిని ఇంకుడు గుంతలతో కూడిన ఈ డ్రెయిన్లు క్షణాల్లో భూమిలోకి ఇంకేలా చేస్తాయి. మూడంచెల ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటిని శుద్ధి చేసి, భూగర్భ జలంగా మారుస్తాయి. దీనివల్ల మురుగునీరు నిల్వ ఉండటం, దుర్వాసన రావడం వంటి సమస్యలు పూర్తిగా తొలగిపోతాయి. గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఈ డ్రెయిన్లు కీలక పాత్ర పోషిస్తాయి" అని సింధు వివరించారు. ఈ పథకం వల్ల ఖర్చు కూడా గణనీయంగా ఆదా అవుతుందని ఆమె పేర్కొన్నారు. సాధారణ సిమెంట్ డ్రెయిన్ల నిర్మాణంతో పోలిస్తే, మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణ వ్యయం 80 శాతం వరకు తక్కువగా ఉంటుందని తెలిపారు. ఇది ప్రభుత్వానికి ఆర్థికంగా ఎంతో మేలు చేస్తుందన్నారు. "పవన్ కల్యాణ్ గారు భవిష్యత్తులో కూడా ఇలాంటి ముందుచూపుతో కూడిన కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, పవన్ కల్యాణ్ దార్శనికతతో గ్రామీణాంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పీవీ సింధు తన సందేశాన్ని ముగించారు.

## కేరళలో ఎగిరేది ఏ జెండా?

### మొదటి పేజి తరువాయి

రిటర్నింగ్ అధికారులు, 4వేలకుపైగా మైక్రో అబ్జర్వర్లతో సహా 15,464 మంది సిబ్బంది కౌంటింగ్ విధుల్లో పాల్గొంటారు. ఎన్నికల అధికారుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లను తెరిచి ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. కేరళలోని మొత్తం ఓట్లలో అవి 1.36 శాతంగా ఉన్నాయి. అనంతరం ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఒక్కో రౌండ్‌లో గరిష్ఠంగా 14పోలింగ్ కేంద్రాల ఓట్లను లెక్కిస్తారు. మధ్యాహ్నానికల్లా ఫలితాలపై ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

80–90 సీట్లు సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనాలు

ఈ ఎన్నికలు అధికార వామపక్ష కూటమి ఎల్డీఎఫ్, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు చావో-రేవో అన్నట్లుగా మారాయి. 2016 నుంచి అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ కూటమి ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. 2024 లోక్‌సభ ఎన్నికలు, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలతో యూడీఎఫ్‌లో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతోంది. కాంగ్రెస్ పార్టీలో అప్పుడే సీఎం అభ్యర్థి ఎవరనే అంశంపై అంతర్గత చర్చలు మొదలైనట్లు తెలుస్తోంది. 2021లో కేవలం 41 సీట్లకే పరిమితమైన యూడీఎఫ్, ఈసారి మెరుగైన ప్రదర్శనతో 80నుంచి 90 సీట్లు సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. యూడీఎఫ్ అధికారంలోకి వస్తే సీఎం ఎవరనే దానిపై నిర్ణయాన్ని కాంగ్రెస్ కు వదిలేస్తున్నట్లు కూటమి అంగీకరించిదని ఆ పార్టీ ఇంఛార్జ్ తెలిపారు.

వరుసగా మూడోసారి అధికారం చేపట్టి చరిత్ర సృష్టించాలని ఎల్డీఎఫ్ తహతహ

మరోవైపు అధికార ఎల్డీఎఫ్ వరుసగా మూడోసారి అధికారం చేపట్టి చరిత్ర సృష్టించాలని తహతహలాడుతోంది. 2021లో 99 సీట్లు సాధించిన వామపక్ష కూటమి ఈసారి ఆ స్థాయిలో కాకపోయినా బొటాబొటి మెజారిటీతోనైనా అధికారం నిలుపుకుంటామనే ధీమాతో ఉంది. ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ ఓడిపోతే 1960ల తర్వాత దేశంలో వామపక్షాలు ఒక్క రాష్ట్రంలో కూడా అధికారంలో లేకుండాపోతాయి. జాతీయ స్థాయిలో ఆ పార్టీకి ఈ ఫలితాలు కోలుకోలేని దెబ్బగా మారే ప్రమాదం ఉంది. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో సీపీఐ (ఎం) నేత, ముఖ్యమంత్రి పినరయి విజయన్ తన సోషల్ మీడియా బయోను మార్చారు. పొలిట్ బ్యూరో మెంబర్ సీపీఐ (ఎం) అని రాసుకొచ్చారు.

20శాతం ఓటు బ్యాంకును సాధించాలని బీజేపీ లక్ష్యం

మరోవైపు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కేరళలో ఉనికిని చాటుకోవాలని తీవ్రంగా శ్రమించింది. 2021ఎన్నికల్లో కనీసం ఖాతా తెరవలేకపోయిన బీజేపీ, ఈసారి ఎలాగైనా కొన్ని సీట్లు గెలవటంతోపాటు 20శాతం ఓటు బ్యాంకును సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2021లో 12.51శాతంగా ఉన్న కమలం పార్టీ ఓటు బ్యాంకు 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి 19.23 శాతానికి పెరిగింది. అయితే 2025 స్థానిక సంస్థల ఎన్నికల్లో అది 15 శాతానికి పడిపోయింది. కానీ ఈసారి 'ట్వంటీ-20' పార్టీతో పొత్తు పెట్టుకోవడంతోపాటు తిరువనంతపురం కార్పొరేషన్‌ను కైవసం చేసుకోవటం కమలదళానికి అదనపు బలాన్నిస్తోంది. ముఖ్యంగా



సెంట్రల్ కేరళలో క్రైస్తవ అభ్యర్థులను బరిలోకి దించిన ఎన్డీయే వారి ఓట్లపై గంపెడాశలు పెట్టుకుంది. ఎన్నికల ప్రచారంలో ప్రధానాంశంగా మారిన సవరణ బిల్లు ప్రభావం ఎన్నికల ఫలితాలపై చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

### మూడంచెల భద్రత ఏర్పాటు

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల సంఘం కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసింది. రాష్ట్ర పోలీసులతోపాటు 25 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. ఫలితాల తర్వాత కూడా ఎలాంటి ఘర్షణలు జరగకుండా నిఘా పెంచారు.

## సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు... రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

### మొదటి పేజి తరువాయి

కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరని ఆయన హెచ్చరించారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని కేటీఆర్ తన లేఖలో తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ముమ్మాటికీ ఫీజుల పథకానికి పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ. దీనివల్ల 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుంది. ఇది నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే వెన్నుపోటు చర్య" అని కేటీఆర్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను వెంటనే వెనక్కి తీసుకుని, విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కొనసాగించిందని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ పథకానికి



గ్రహణం పట్టిందని విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను చెల్లించలేదని, ఇప్పుడు విద్యార్థుల ఖాతాల్లో నేరుగా డబ్బులు వేస్తామంటే ఎవరూ నమ్మరని కేటీఆర్ అన్నారు. బకాయిలు పేరుకుపోవడంతో 2500కు పైగా కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. నిధులు అడిగిన వారిని వన్-టైమ్ సెటిల్మెంట్, టోకెన్ల పేరుతో మభ్యపెట్టారని, నిరసన తెలిపితే విజిలెన్స్ దాడులతో బెదిరించారని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థ పాలన వల్లే గురుకులాల్లో 142 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ వేలాది మంది సరైన భోజనం లేక ఆసుపత్రుల పాలవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు 3.75 లక్షల కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు మాత్రం ఒక్క రూపాయి విడుదల చేయకపోవడం దుర్మార్గం. రైతుబంధును మూడుసార్లు ఎగ్గొట్టి రైతులను దగా చేశారు. ఇప్పుడు ఫీజుల పథకానికి మంగళం పాడేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు" అని కేటీఆర్ దుయ్యబట్టారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని కేటీఆర్ హెచ్చరించారు. "ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలి. లేదంటే 14 లక్షల మంది విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తాం. ఇప్పటికే రైతుల ఆందోళనలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. దీనికి విద్యార్థుల ఆగ్రహం కూడా తోడైతే ముఖ్యమంత్రి, మంత్రులు రోడ్లపై తిరగలేని పరిస్థితి వస్తుంది" అని కేటీఆర్ తన లేఖలో స్పష్టం చేశారు.

## బంగాల్ ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ- ఆ 11 జిల్లాల్లో హై అలర్ట్

### మొదటి పేజి తరువాయి

గత ఎన్నికల్లో ఉనికి కోల్పోయిన సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు కూడా ఈసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. బంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకుగానూ 293 నియోజకర్గాల ఫలితాలు సోమవారం వెలువడనున్నాయి. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని 'ఫల్తా' నియోజకవర్గంలో ఎన్నికల అక్రమాల కారణంగా పోలింగ్‌ను ఈసీ రద్దుచేసింది. అక్కడ ఈనెల 21న రీ-పోలింగ్, మే 24న కౌంటింగ్ జరగనుంది. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని 2నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో శనివారం రీపోలింగ్ ముగిసింది. 87శాతం ఓటింగ్ నమోదైంది. రెండు విడతల పోలింగ్ ముగిసిన తర్వాత కూడా బంగాల్‌లో రాజకీయంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రధానపోటీదారులైన ఎవీజ, దీజీలు కూడా తమదే విజయమని ధీమా వ్యక్తం చేశాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బంగాల్‌లో 92.47 శాతం ఓటింగ్ జరగడం ఇదే తొలిసారి. 2.5లక్షల మంది కేంద్ర పారా మిలిటరీ బలగాలు, రాష్ట్ర పోలీసుల భారీ బందోబస్తు మధ్య చెదురుమదురు ఘటనలు మినహా రెండు విడతల్లో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

### అందరి దృష్టి 'భవానీపూర్' నియోజకవర్గంపైనే

మొత్తం 77 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరగనుంది. కోల్‌కతాలోని 11 నియోజకవర్గాలకుగానూ 5 ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఈవీఎంలు ట్యాంపరింగ్ అయ్యే అవకాశం ఉందన్న టీఎంసీ ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ టీవీలతోపాటు మూడంచెల భద్రత, 165మంది అదనపు కౌంటింగ్ అబ్జర్వర్లు, 77మంది పోలీస్ అబ్జర్వర్లను రంగంలోకి దించామని అధికారులు తెలిపారు. క్యూఆర్ కోడ్ పాస్ ఉన్న వారినే కౌంటింగ్ హాల్‌లోకి అనుమతించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. మొబైల్ ఫోన్లను పూర్తిగా నిషేధించారు. ఇప్పుడు అందరి దృష్టి 'భవానీపూర్' నియోజకవర్గంపైనే నెలకొంది. సీఎం మమతా బెనర్జీ, బీజేపీ సీనియర్ నేత సువేందు అధికారి ఇక్కడ బరిలో ఉన్నారు. దీనికి సంబంధించిన కౌంటింగ్ సఖావత్ మెమోరియల్ కేంద్రంలో జరగనుంది.

### ఆ 11 జిల్లాల్లో హై అలర్ట్

మరోవైపు ఓట్ల లెక్కింపు నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి భద్రతా సమీక్షా సమావేశం నిర్వహించింది. ఎన్నికల ఫలితాల సమయంలో హింస చెలరేగే అవకాశమున్న 11 జిల్లాలను అత్యంత సున్నితమైన ప్రాంతాలుగా గుర్తించింది. ఆయా జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించి, భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు ప్రకటించింది. ఈ జాబితాలో ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, ఉత్తర 24 పరగణాలు, కూచ్ బెహార్, మాల్దా, నాడియా, బీర్‌భూం, పశ్చిమ మేదినీపూర్, హుగ్లీ వంటి జిల్లాలు ఉన్నాయి. ఫలితాలు వెలువడే సమయంలో ఎటువంటి హింస, అల్లర్లు జరగకుండా ఉండేందుకు అన్ని కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలను హై అలర్ట్‌లో ఉంచినట్లు అధికారులు వివరించారు.

ఒక్క ప్రాణనష్టం కూడా జరగకపోవడం ఇదే మొదటిసారి

రాష్ట్రవ్యాప్తంగా 75వేల మంది కేంద్ర పారామిలిటరీ దళాలను మోహరించినట్లు కేంద్ర హోంశాఖ అధికారులు చెప్పారు. బుల్లెట్లు, పేలుళ్లను తట్టుకోగల అధునాతన మార్క్స్‌మ్యాన్ సాయుధ వాహనాలను రంగంలోకి దించారు. బంగ్లాదేశ్‌ను ఆనుకుని ఉన్న సరిహద్దు జిల్లాల్లో అదనపు నిఘాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే కంటెంట్‌ను వ్యాప్తి చేయకుండా అడ్డుకునేందుకు రాజకీయ పార్టీల సోషల్ మీడియా అకౌంట్లు, వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లపై దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని పలు ముఖ్యమైన ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఎన్ఐఏ అధికారులు నిఘా ఉంచారు. అధికారిక లెక్కల ప్రకారం 2011 ఎన్నికల సమయంలో 25మంది ప్రాణాలు



కోల్పోయారు. 2016 ఎన్నికల్లో 30మంది మృతిచెందగా, 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అత్యధికంగా 58మంది మరణించారు. మళ్లీ అటువంటి హింస జరగకుండా నివారించేందుకు ఈ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. దశాబ్దాల బంగాల్ ఎన్నికల చరిత్రలో ఒక్క ప్రాణనష్టం కూడా జరగకపోవడం ఇదే మొదటిసారి. 90లక్షల మంది ఓటర్లను తొలగించిన వివాదాస్పద 'ఎస్ఐఆర్' ప్రక్రియ తర్వాత బంగాల్‌లో జరిగిన తొలి ఎన్నికలు ఇవి. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఇతర అగ్రనేతలు బీజేపీ తరఫున ప్రచారం చేశారు. బంగాల్ సర్కార్ అవినీతి, శాంతిభద్రతలు, అక్రమచొరబాట్లు, మహిళా భద్రత, నిరుద్యోగం వంటి అంశాలపై టీఎంసీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తాము అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అమలుచేస్తామని హామీ ఇచ్చారు. టీఎంసీ తరఫున సీఎం మమతాబెనర్జీ, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ అన్నీ తామై ప్రచారం చేశారు. వేధింపులు, బెంగాలీల అణచివేత, స్థానికేతరులనే అంశాలతోపాటు జాతీయ హామీలను నెరవేర్చడంలో బీజేపీ విఫలమైందని ఆరోపించారు. రికార్డు స్థాయిలో ఓటు వేసిన బంగాల్ ప్రజలు ఎవరికి పట్టం కట్టారో తెలియాలంటే సోమవారం వరకు వేచి చూడాల్సిందే.

## బీసీల లక్ష్యసాధనకు మద్దతిద్దాం!

ప్రజాస్వామ్య దేశంలో మెజారిటీగా ఉన్న బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్‌లు లేకుండానే 75 సంవత్సరాలు గడిచాయి. పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలను పెంచే ముందు రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించాలని ఉద్యమాలు కొనసాగుతున్నప్పటికీ, బీసీ ప్రజాప్రతినిధులు ఈ అంశంపై చర్చించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. వారి నిర్లక్ష్యంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో బీసీ ఉద్యోగుల శాతం 10% దాటకపోవడం, రాజకీయ ప్రాతినిధ్యం 14% లోపే ఉండటం గమనార్హం. బీసీ జనాభా భారీగా ఉన్నప్పటికీ, వార్షిక బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్రం 0.1%, రాష్ట్రాలు 3% వరకు మాత్రమే నిధులు కేటాయించడం అసమానతను చూపిస్తోంది. ఎన్నికల




సమయంలో హామీలు ఇచ్చే నాయకులు, అధికారంలోకి వచ్చాక బీసీలను నిర్లక్ష్యం చేస్తూ తమ అనుచరులకు పదవులు ఇవ్వడం జరుగుతోంది. తమ సమాజానికి అన్యాయం జరిగినా పదవులు కోల్పోతామనే భయంతో బీసీ నేతలు స్పందించకపోవడం సమస్యను మరింత తీవ్రం చేస్తోంది. ఇతర వర్గాల ప్రజాప్రతినిధులు తమ వర్గం ప్రజల సమస్యలపై గళమెత్తుతున్న తీరు చూసైనా బీసీ నాయకులు అనుసరించడం లేదు. బీసీల హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాడుతున్న ఆర్. కృష్ణయ్య కృషి వల్ల కొంత పురోగతి సాధ్యమైంది. ఆయన పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచ్ ఎన్నికలలో ప్రభుత్వం 17శాతం రిజర్వేషన్ అమలు చేసినా జనరల్ స్థానాలలో సైతం బీసీలు తమ సత్తా చాటారు.. తదుపరి జరిగిన మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 60కి పైగా స్థానాలలో విజయ బావుటా ఎగురవేశారు. బీసీలకు సామాజిక న్యాయం సాధించాలంటే చట్టసభల్లో రిజర్వేషన్‌లు తప్పనిసరి.

# భూగర్భ గనుల శాఖ అధికారుల ఖాతాలను ఏసిబి స్తంభింపజేయాలి..

## ఇసుక మాఫియా పై ధ్వజ మెత్తిన కొమరా.

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ మే 3:**

రాజంపేట నియోజవర్గంలో రాజంపేట మండల పరిధిలోని మందరం నందలూరు మండల పరిధిలోని టంగుటూరు ఆడిపూరు, ఒంటిమిట్ట మండలంలోని దర్జీపల్లి క్వారీలలో ఇసుక అక్రమ రవాణా భారీ స్థాయిలో, జరుగుతోందని అరికట్టాల్సిన గనుల శాఖ అధికారుల బ్యాంకు ఖాతాలను ఏసిబి అధికారులు వెంటనే స్తంభింపజేయాలని రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాజంపేట నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఒంటిమిట్ట హరిత హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట నర్సయ్య మాట్లాడుతూ, చెయ్యేరు పెన్నా నదుల పరిధిలో హిటాచీలు పెట్టి టిప్పర్లతో భారీ ఎత్తున ఇసుకను బెంగళూరు ,మద్రాసు ,కందుకూరు తదితర ప్రాంతాలకి తరలిస్తున్నారనీ , మిథున్ రెడ్డి అనుచరుడైన ఓ వ్యక్తి , ఎన్నికల ముందు కూటమి పార్టీలో చేరి (టిడిపిలో కాదు) వైఎస్ఆర్ పార్టీ కి చెందిన నాయకులతో ముఠాగా ఏర్పడి భారీ స్థాయిలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రతిరోజు సుమారు 25 భారీ టిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని, భారీ ఎత్తున హిటాచీలు, జెసిబి లు పెట్టి నిబంధనలకు వ్యతిరేకంగా రాళ్లు కనిపించే విధంగా నదులను ఖాళీ చేస్తున్నారని ఆరోపించారు. చర్యలు తీసుకోవాల్సిన భూగర్భ గనుల శాఖ అధికారులు,





నిమ్మకు నీరెత్తినట్టు మామూళ్ల మత్తులో పడి అసలు నదులను చూడడం కూడా మానుకున్నారని, వీరి బ్యాంకు ఖాతాలను ఏసిబి అధికారులు వెంటనే స్తంభింపజేసి అక్రమాలను వెలికి తీయాలని వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. గనుల శాఖ అధికారుల అండతో ఈ భారీ ఇసుక అక్రమమైన జరుగుతోందని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం లో వేలకోట్ల రూపాయల ఇసుక దోపిడి జరిగిందని, ప్రస్తుతం ఆ పార్టీ అవినీతికి మించిన అవినీతి అక్రమాలు ,కూటమి ప్రభుత్వంలో కూడా జరగడం దురదృష్టకరమని అన్నారు. వైయస్సార్ ప్రభుత్వంకు వచ్చినచెడ్డ పేరు, కూటమి ప్రభుత్వానికి కూడా వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు ప్రభుత్వం లోని పెద్దలు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా ఇదే సమావేశంలో పార్లమెంట్ పార్టీ మాజీ నాయకుడు ఉన్నం కిరణ్ స్వామి మాట్లాడుతూ, ఇసుక అక్రమ రవాణా కు సంబంధించి ఇటీవల ఒక ఛానల్లో ఇంచార్జి జగన్మోహన్ రాజుకు అతని సమీప బంధువు బిజెపిలో ఉన్న మహేష్ రాజుకు ఇసుక అక్రమ రవాణా ల్లో సంబంధం ఉందంటూ వార్తలు వచ్చిన కూడా ఇన్చార్జి జగన్ రాజు స్పందించకపోవడం దారుణం అన్నారు. పత్రికల్లో ప్రముఖంగా వచ్చిన వార్తలను దృష్టిలో పెట్టుకొని గనులు శాఖ అధికారుల పైన ,అక్రమాలకు పాల్పడుతున్న వారి పైన, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకునేందుకు ఆదేశాలు జారీ చేయాలని కిరణ్ స్వామి డిమాండ్ చేశారు. సమావేశంలో పార్లమెంట్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వానికి వచ్చిన చెడ్డ పేరు టిడిపి ప్రభుత్వానికి రాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర పెద్దలపైన ఉందని తక్షణ మా దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య పామూరు సుబ్రమణ్యం డాక్టర్ శివకుమార్ గంగ పేరు కృష్ణారెడ్డి పత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దేవకి యశోద కృష్ణ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి మండిపల్లి, మరియు మంత్రి పార్థసారథి

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 3**

రాయచోటి రింగ్ రోడ్ సమీపంలోని వరిగ రోడ్డుకు చేరుకుని శ్రీ దేవకి యశోద కృష్ణ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో... రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ

శ్రీ శ్రీ దేవకి యశోద కృష్ణాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

- గత 30 ఏళ్లుగా పార్టీ కోసం సేవలందిస్తున్న నాయకులు, కార్యకర్తలు, కూటమి సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా హిందూ ధర్మ పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.
- రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 5,000 దేవాలయాల నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు.
- గ్రామాల్లో శాంతి, సామరస్యం, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పడమే దేవాలయ నిర్మాణాల ప్రధాన ఉద్దేశమన్నారు.
- రాయచోటి నియోజకవర్గానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇప్పటికే రూ.13 కోట్లు తీసుకువచ్చినట్లు తెలిపారు.
- దేవాలయాల అభివృద్ధి కోసం ఎండోమెంట్స్ శాఖ, సీజీఎఫ్ గ్రాంట్లు, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా భారీగా నిధులు సమకూర్చినట్లు వెల్లడించారు.
- రాయచోటి నియోజకవర్గంలోనే దేవాలయాల అభివృద్ధికి ఇప్పటికే రూ.30 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు.
- ఇప్పటివరకు నియోజకవర్గంలో 30 దేవాలయాలకు శంకుస్థాపన పూర్తి చేశామని, జూలై నాటికి మరో 70 దేవాలయాలు ప్రారంభించే లక్ష్యం పెట్టుకున్నామని పేర్కొన్నారు.

ప్రతి గ్రామంలో కనీసం ఒక దేవాలయం ఉండేలా ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు.

పాతోవాలయాల్లో సేవలు అందిస్తున్న పూజారులకు ధూపదీప నైవేద్యం పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.

ప్రభుత్వమే దేవాలయ నిర్మాణ బాధ్యతను తీసుకొని భక్తులకుఆర్థికభారం లేకుండా సహకరిస్తోందన్నారు.

రాయచోటి నియోజకవర్గంలో సుమారు 900 పల్లెలు ఉన్నాయని, ప్రతి పల్లెలో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పడేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

దేవకి యశోద కృష్ణాలయం నిర్మాణానికి తొలి విడతలో రూ.1 కోటి మంజూరు చేసినట్లు వెల్లడించారు.

అభివృద్ధి దశల వారీగా అవసరమైనంత నిధులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

ప్రజలు, అధికారులు, దాతలు అందరూ కలిసి





దేవాలయ నిర్మాణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాయచోటి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టిపెట్టిందని,ఇప్పటికే పలువురు మంత్రులు నియోజకవర్గాన్ని సందర్శించారని తెలిపారు.

అనంతరం కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ

రాయచోటి రింగు రోడ్డు సమీపంలోని శ్రీ శ్రీ దేవకి యశోద కృష్ణాలయం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

దేవాలయ నిర్మాణం కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమమే కాకుండా సమాజంలో మంచి ఆలోచనలు పెంపొందించే పుణ్యకార్యమని పేర్కొన్నారు.

స్థానిక ఎమ్మెల్యే రామప్రసాద్ రెడ్డి నాయకత్వాన్ని కొనియాడుతూ,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రశంసించారు.

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనేరెండు లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కంటే రాజకీయ ప్రయోజనాలకేప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు.

రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రస్తుత ప్రభుత్వంవిజయవంతంగా పనిచేస్తోందని తెలిపారు.

భారీకంపెనీలు, పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని వెల్లడించారు.

కడప స్టీల్ ప్లాంట్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, 2028 నాటికి ప్రారంభించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

గతంలో రాష్ట్రం నుంచి పరిశ్రమలు వెళ్లిపోవడానికి అప్పటి పాలకుల విధానాలే కారణమని ఆరోపించారు.

పంచాయతీ నిధులను గ్రామాల అభివృద్ధికే



వినియోగించేలా ప్రస్తుత ప్రభుత్వం పారదర్శక విధానాలు అమలు చేస్తోందన్నారు.

జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకోవడంలో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

యువతకు ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు కల్పించేదిశగాప్రభుత్వంచర్యలు తీసుకుంటోందన్నారు.రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించే పెట్టుబడులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు.

ప్రజలకు అందుబాటు లో ఉండి వారి సమస్యలు పరిష్కరించే ప్రజాప్రతినిధులే నిజమైన నాయకులని అన్నారు.

# మాచర్ల వారి అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల,మే 3;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపం నందు 67వ బూత్ ఇంచార్జ్ మాచర్ల బాబు మనవరాలు అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ మహిళా టీడీపీ అధ్యక్షురాలు బండారు కృష్ణవేణి, రింగ్ రోడ్డు సెంటర్ లోని టీడీపీ నాయకులు గుంజ కృష్ణ, బత్తుల రమణ, పదో వార్డ్ వైస్ ప్రెసిడెంట్

బత్తుల భవాని శంకర్, వెంకట్రావు, పదో వార్డు 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.



# టైటిల్ వైసీపీ నాయకులు కంచర్ల వెంకటేశ్వర్లు మృతి కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్.



**జన సముద్రం న్యూస్ మే 4**

పుల్లలచెరువు మండల కేంద్రమైన పుల్లలచెరువు చెందిన సీనియర్ వైఎస్ఆర్ సీపీ నాయకులు కంచర్ల వెంకటేశ్వర్లు శనివారం మృతి చెందడం జరిగింది. మరణ వార్త తెలుసుకున్న ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు మంచి వ్యక్తిగా పేరు పొందాడని, వెంకటేశ్వర్లు మృతి వైసిపికి తీరని లోటని,



ఆయన పార్టీకి చేసిన సేవలు మరువ లేనివని, ఆ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు కేజే జానకి రఘు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లింగం గుంట్ల రాములు, పార్టీ నాయకులు ఆవుల కోటి వీరారెడ్డి, చరణ్ రెడ్డి, కేశాశయ్య, దూదేకుల కాసిం,కంచర్ల దినేష్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పెంచలకోన లో తప్పిన ప్రమాదం.

**నెల్లూరు, మే3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో ప్రముఖ దేవస్థానంలో ఒకటైన పెంచలకోన లో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం అర్ధరాత్రి అన్నదాన సత్రంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా మంటలు చల్ రేగడంతో భక్తులు భయంతో బయటికి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చారు. షార్ట్ సర్క్యూటివ్ గల కారణాలు గుర్తించి తక్షణమే



మరమ్మతులు చేపట్టారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

# నెల్లూరులో టిడిపి" మహానాడు" ఇదే మొదటిసారి.




**నెల్లూరు, మే 3, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 ఏళ్ళు పూర్తి చేసుకున్న క్రమంలో 42 సార్లు మహానాడు కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలో జరిగాయి. అయితే ఇప్పటివరకు నెల్లూరులో మహానాడు కార్యక్రమం జరగలేదు. పోరుగు జిల్లా అయిన తిరుపతిలో మహానాడు మొదటిసారి 1983లో జరగ గా పక్క రాష్ట్రమైన ప్రకాశంలో 2022లో జరిగింది. గత సంవత్సరం కడపలో జరిగింది. నెల్లూరులో మొదటి గా జరుగుతుండడంతో నాయకులు మహానాడు ను భారీగా చేసేందుకు సిద్ధం అవుతున్నారు

# పదవి విరమణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ మే 2**

రామాపురం మండలం శుద్ధ మల్ల గ్రామం ఓబుల్ రెడ్డి గారి పల్లికి చెందిన రామన నాగిరెడ్డి కోడూరు ఎంపీడీవో గా పదవి విరమణ కార్యక్రమంలో కడప శుభం ఫంక్షన్ ఆల్ ఆయన ఇచ్చిన విందు కు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పాల్గొని నాగిరెడ్డికి ఘన సన్మానం చేశారు మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ రక రకాల హోదాలలో ఆయన చేసిన సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో కలిసి ఆర్య ఆరోగ్యాలతో ఆయన నిండు నూరేళ్లు మంచి జీవితాన్ని సాగించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడికోట



జనార్ధన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు సూరం వెంకటసుబ్బారెడ్డి పలవల వెంకటరెడ్డి ఊరగాయల మురళి మోహన్ రెడ్డి గడికోట యోగాంజలి రెడ్డి గడికోట రామ సుబ్బారెడ్డి మహేష్

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ అద్భుత అన్నదానం




**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మే 03**

(రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)

భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలో ని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 03-05-2026 న ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ప్రత్యేకమైన అద్భుత అన్నదానం జరిపించి అందరి ఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్నారు ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా వర్గాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా పెళ్లిరోజులకు పుట్టినరోజులకు మరియు ఇతర శుభకార్యాలకు అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు

9703105755,9030068619,7382868619,9440883354,8919311024.

# వెంకయ్య స్వామి జీవిత చరిత్ర విశ్వం బరుడు గ్రంధం ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, పక్కన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

**-వెంకయ్య స్వామి జీవిత చరిత్ర పై విశ్వంభరుడు గ్రంథం ఆవిష్కరణ**
**-ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు.**



నెల్లూరు, మే 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి

సర్వేపల్లి నియోజకవర్గం లోని వెంకటాచల మండలం పరిధిలో గొలగమూడి కేంద్రంగా వెలసి ఉన్న భగవాన్ వెంకయ్య స్వామి జీవిత చరిత్ర ప్రధాన అంశంగా రచించబడిన విశ్వం భరుడు అనే గ్రంథాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. శనివారం ఆయన వెంకయ్య స్వామి ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, స్వర్ణభారత్ ట్రస్టీ దీపావెంకట్ ఆయనతో పాటు ఉన్నారు. ఈ సందర్భంగా గ్రంథ రచయిత రామకృష్ణ ను మాజీ ఉపరాష్ట్రపతి అభినందించి ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి మాట్లాడారు. ఆశ్రమంలో ఆధ్యాత్మిక, విద్య, వైద్య కార్యక్రమాలను స్వయంగా పరిశీలన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎలాంటి ప్రతిఫలం లేకుండా ఆశ్రమ బాధ్యతలు నిర్వహిస్తున్న ఈవో బాలసుబ్రమణ్యం కు ఆయన అభినందనలు తెలియజేశారు. చిన్నతనంలో స్కూలుకి వెళ్లే సమయంలో శ్రీరామపురంలో వెంకయ్య స్వామి సంచారం చేసే వారని మాజీ ఉపరాష్ట్రపతి గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడిన నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి చదివించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. భగవాన్ వెంకయ్య స్వామి జీవిత చరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరణ చేసే మహోన్నత కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో స్వామి ఆశ్రమం ఉండడం సంతోషకరమైన అంశమని తెలిపారు. ప్రతి సంవత్సరం 10 లక్షలు మందికి అన్న ప్రసాదం అందించడం గొప్ప విషయం అన్నారు. స్వర్ణ భారత్ ట్రస్ట్ ద్వారా పేదలకు సేవ చేయడంలో దీప వెంకట్ ప్రథమ స్థానంలో ఉన్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఆశ్రమం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సమగ్రమైన జాతీయ యువజన విధానాన్ని ప్రవేశపెట్టాలి: ఏఐవైఎఫ్ డిమాండ్

జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా,మే 3:

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 67వ ఆవిర్భావ దినోత్సవం నరసరావుపేట పట్టణంలో సిపిఐ కార్యాలయం వద్ద మాజీ ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కాసా రాంబాబు పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర ఉద్యమం అందించిన స్ఫూర్తిని ముందు తీసుకెళ్తూ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువతను ఐక్యం చేయాలనే లక్ష్యంతో ఏఐవైఎఫ్ పనిచేస్తుంది. ఏఐవైఎఫ్ స్థాపించిన రోజు నుండి ఈ రోజు వరకు దేశవ్యాప్తంగా యువజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, దేశంలో 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు ఇవ్వాలని, విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, ప్రజా ఆరోగ్య రంగంలో మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఉద్యమిస్తుందని వారన్నారు. మోడీ ప్రభుత్వం ఎన్నికలలో సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని లేకపోతే



నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు, భృతి ఇవ్వకుండా మోసం చేశారని వారన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ (బిఎన్ఈజిఏ) ద్వారా దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని, నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ దశల వారి పోరాటం చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకపోతల నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, బుల్లెట్ సూర్య, చందు, కార్తీక్, చిన్న శీను, ప్రజానాట్యమండలి కార్యదర్శి చిన్న జాన్ సైదా,ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో ప్రపంచ ప్రఖ్యాత పరిశ్రమలకి శంకుస్థాపనలు చేయడం జరిగింది. భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని మోది, పలువురు కేంద్ర మంత్రులు రానున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థల్లో రెండవది అయిన గుగూల్ సంస్థకి శంకుస్థాపన జరిగింది. అందుకే శ్రీకాకుళంలో నిర్వహించాలని తలపెట్టిన మహానాడుని నెల్లూరుకి మార్చడం జరిగింది

**-నెల్లూరు జిల్లాలో అనేక జాతీయ రహదారులకి గతంలో నాంది పలికాం. చెన్నై - కలకత్తా, చెన్నై - ఢిల్లీ జాతీయ రహదారులు ఉండేవి. చంద్రబాబు నాటి ప్రధాని వాజ్ పాయితో చర్చించి పెద్ద ఎత్తున జాతీయ రహదారులకి శ్రీకారం చుట్టారు. మొదట నెల్లూరు - చెన్నై నాలుగు లైన్ల జాతీయ హదారి నిర్మాణం జరిగింది. దేశంలో ఆ తరువాత పెద్ద ఎత్తున జాతీయ రహదారులు నిర్మాణం అయ్యాయి.**
**- కృష్ణపట్నం పోర్టు నుంచి ముంబాయి కాండ్లా పోర్టు జాతీయ రహదారి మంజూరైంది. భూ సేకరణ పూర్తైంది. రూ.3653కోట్లతో అంచనాలు రూపొందించారు. నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే టెండర్లు పిలిచి, పనులు ప్రారంభిస్తారు. ఆత్మకూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలకి మేలు జరుగుతుంది.**
**- నెల్లూరుపాళెం - సోమశిల రోడ్డుని స్టేట్ హైవేగా తీసుకోవాలని ప్రతిపాదన చేశాం. రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయిస్తుంది.**
**- నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైను కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో ఓకే అయింది. భూసేకరణకి రూ.400కోట్లు అవసరమైతే మేమే ఒప్పించాం. చంద్రబాబు, కూటమి ప్రభుత్వం ఆ పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తుంది.**
**- రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.**



నెల్లూరు, మే 3, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

బద్వేలు నెల్లూరుకు సంబంధించి నాలుగు లైన్ల నేషనల్ హైవే 67 నిర్మాణానికి 3653 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని పరిపాలన అనుమతులు కూడా వచ్చాయని రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

ఆదివారం స్థానిక మంత్రివర్యులు క్యాంపు కార్యాలయంలోని వివేకన్న సమావేశ మందిరంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బద్వేల్ నుంచి నెల్లూరు వరకు సుమారు 108.73 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కడప జిల్లా బద్వేలు మండలం గోపవరం నుండి బయలుదేరి నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం లోని మర్రిపాడు, అనంతసాగరం, కలువాయి , చేజర్ల మండలాలు మరియు నెల్లూరు నియోజకవర్గంలోని మనుబోలు, పొదలకూరు వెంకటాచలం మండలాల మీదుగా విస్తరించనున్నట్లు ఆయన తెలిపారు. పరిపాలన అనుమతులతో పాటు నిధులు కూడా మంజూరు అయ్యాయని వివరించారు.

గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నడికుడి -శ్రీకాళహస్తి రైల్వే లేని పనులను 400 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. గత ప్రధాని వాజ్పేయి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటూ జాతీయ రహదారుల విస్తరణకు తీసుకోవడం జరిగిందని తదనగుణంగా చెన్నై- కోల్కతా రహదారి, చెన్నై- న్యూఢిల్లీ రహదారి, చెన్నై నెల్లూరు నాలుగు లైన్ల రహదారి ఏర్పాటు జరిగిందని తెలిపారు.

నెల్లూరులో మహానాడు నిర్వహణపై మాట్లాడుతూ తొలుత శ్రీకాకుళం జిల్లాలో మహానాడు ఏర్పాటు చర్యలు తీసుకోవడం జరిగిందని అయితే ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో పలు పరిశ్రమలతో పాటు ప్రతిష్టాత్మక గూగుల్ సంస్థ ప్రారంభ సందర్భంగా ప్రధానమంత్రి తో పాటు కేంద్ర మంత్రులు ఉపరాష్ట్రపతులు గవర్నర్లు అధిక సంఖ్యలో పాల్గొననున్న నేపథ్యంలో మహానాడు నిర్వహణ కష్టతరమవుతుందని భావించి చివరి సమయంలో నెల్లూరుకు మార్చడం జరిగిందన్నారు. సమయం తక్కువగా ఉన్నందున తగిన ఏర్పాట్లకు చురుకుగా పనులు ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలు మండల కమిటీలు కూడా ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. మహానాడు నిర్వహణకు నాలుగు స్థలాలను సేకరించి వేదికను పంపామని తగిన స్థలాన్ని నిర్దేశించే విధంగా సంబంధిత కమిటీ సూచిస్తుందని, కమిటీ సూచన మేరకు స్థలాన్ని నిర్ణయించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# వి ఎస్ యూ స్నాతకోత్సవ దరఖాస్తుల గడువు పెంపు

**- ఈ నెల 11 వరకు దరఖాస్తులకు అవకాశం**
**- ఎలాంటి అపరాధ రుసుము లేదని అధికారుల స్పష్టీకరణ**




నెల్లూరు, మే 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్యూ) పరిధిలో నిర్వహించనున్న 10, 11, 12వ స్నాతకోత్సవాలకు (కాన్వొకేషన్) దరఖాస్తు చేసుకునే గడువును అధికారులు పొడిగించారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 11వ తేదీలోపు ఎలాంటి అపరాధ రుసుము (ఫైన్) లేకుండానే తమ దరఖాస్తులను సమర్పించవచ్చని వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్. మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ పొడిగించిన గడువు ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తులను స్వీకరించబోమని ఆమె స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకునే విధానం, చెల్లించాల్సిన ఫీజులు, దరఖాస్తుకు జతచేయాల్సిన అవసరమైన ధ్రువపత్రాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్సైట్ ఒఒఒ.జంబ.ఖఎ.ఱఅ ను సందర్శించాలని సూచించారు. అర్హులైన విద్యార్థులు సకాలంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కావలిలో 25 బైకులు, మూడు ఆటోలు సీజ్.



నెల్లూరు, మే 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

కావలి పట్టణం ఇస్లాంపేటలో ఆదివారం డి.ఎస్.పి రమణకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటి నీ వెతికి ఇళ్లల్లో గాలిచ్చారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 25 బైకులు, మూడు ఆటోలను సీజ్ చేశారు. దొంగతనాలు నేరాలపై ప్రజలకు డి.ఎస్.పి అవగాహన కల్పించారు. మీ ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# విమర్శికులకు మంత్రి నారాయణ కౌంటర్.

నెల్లూరు, మే 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నగర అభివృద్ధిపై మంత్రి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. “ మాటలు చెప్పడం కాదు.. చేతుల్లో చూపిస్తా “ అంటూ విమర్శకుల నోర్లు నొక్కాలా తన ప్రణాళికను బయటపెట్టారు. వచ్చే మూడు ఏళ్ల 30 రోజుల్లో నెల్లూరు రూప్ రేఖలు మార్చేసి రాష్ట్రాన్ని అబ్బురపరిచేలా ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో చుక్క నీరు నిలవకుండా 100% ఫర్ఫెక్ట్ డ్రైనేజీ సిస్టం సిద్ధం చేస్తున్నామన్నారు.




# నిదానంపాటి అమ్మవారి దేవాలయంలోని హుండీ ఆదాయం లెక్కింపు



జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, మే 3 ;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారికి భక్తులు కానుకలు మరియు ముడుపుల రూపంలో హుండి నందు సమర్పించిన వాటిని దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు మరియు కారంపూడి గ్రూప్ దేవస్థానముల కార్యనిర్వహణాధికారి హనుమంతరావు పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది మరియు భక్తులు లెక్కించగా 51 రోజులకు గాను అమ్మవారి హుండి ఆదాయం 26,72,462/- రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ కె.ఆదిశేష నాయుడు తెలిపారు.

# పెంచిన వాణిజ్య సిలిండర్ల ధరలను వెంటనే తగ్గించాలి : నవులూరి శివారెడ్డి






జనసముద్రంన్యూస్, మే 3 ;

భారతీయ జనతా పార్టీ మోడీ ప్రభుత్వం పెంచిన వాణిజ్య సిలిండర్ల ధరలను వెంటనే తగ్గించాలని మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి డిమాండ్ చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత గ్యాస్ బండ బాదుడు దేశ ప్రజలకు కేంద్రం ఇచ్చిన పెద్ద గిఫ్ట్ అని, వాణిజ్య సిలిండర్ మీద ఒకేసారి 993 రూపాయలు, 5 కిలోల మినీ సిలిండర్ మీద 549 రూ.లు పెంచిన ఘనత భారతీయ జనతా పార్టీ మోడీ ప్రభుత్వానికే దక్కిందని ఆయన మండిపడ్డారు. ఆరు నెలల్లో 1513 రూ.లు పెంచడం దేశ చరిత్రలోనే ఇది తొలిసారి అని, ఈ ఏడాదిలోనే ధర 80 శాతం పెంచిన మోడీ ఘనకార్యానికి వాణిజ్య గ్యాస్ ధర 3,251 కి చేరిందని శివారెడ్డి గుర్తు చేశారు. ఇలాంటి అద్భుతాలకు గుర్తుగా దేశంలోని ప్రతి మ్యూజియంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలి అని ఆయన అన్నారు. మోడీ పెట్టిన వాణిజ్య మంటలు సామాన్య ప్రజలకు భయం పుట్టిస్తున్నాయని, విద్యార్థులు, వలస కార్మికుల నడ్డి విరిచి టీ స్టాల్స్ మినీ హోటల్స్ లాంటి చిన్న వ్యాపార జీవితాలతో మోదీ ప్రభుత్వం ఆటలాడుతుందని శివారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంధన ధరలు తక్కువగా ఉన్నప్పుడు లాభాల దండుకున్న మోడీ ఇప్పుడు చమురు ధరలు పెరిగాయని భారాన్ని ప్రజలు నెత్తిన వేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. కేంద్రం తక్షణమే స్పందించి పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని శివారెడ్డి డిమాండ్ చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షునిగా చెట్టి మల్ల ప్రశాంత్ ఏకగ్రీవ ఎన్నిక



**చింతపల్లి మండలం, మే 03 (జనసముద్రం న్యూస్):**
చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ సభ్యుల సమావేశం శనివారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంఘ నాయకులు మండల అధ్యక్షునిగా చెట్టి మల్ల ప్రశాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ ఉపాధ్యక్షునిగా బండి కార్తీక్, ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి సైదులు, సహాయ కార్యదర్శిగా పంబలి యాదగిరి నియమితులయ్యారు. గౌరవ అధ్యక్షులుగా గాధరి జంగయ్య, నల్లవెల్లి యాదయ్య, నల్లవెల్లి సదానందం ఎంపికయ్యారు.గౌరవ సలహాదారులుగా నల్లవెల్లి ప్రభాకర్, నల్లవెల్లి రామకృష్ణ, నల్లవెల్లి సైదులు, సలహా సభ్యులుగా బండి లక్ష్మీకాంత్, ఆనంద్ కుమార్, నల్లవెల్లి యాదగిరి నియమితులయ్యారు. అడ్వైజరీ కమిటీ సభ్యులుగా గంటల ఆంజనేయులు, ఆవుల మల్లయ్య, పంబలి వెంకటయ్య, కార్యనిర్వాహక ఫౌండర్ సభ్యుడిగా నల్లవెల్లి సంజీవ్‌ను ఎన్నుకున్నారు.ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చెట్టి మల్ల ప్రశాంత్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికకు సహకరించిన సంఘ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్న వెంకన్న సేవలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు



బిజెపి రాష్ట్ర అధ్యక్షులుకి స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న సూపర్నెంట్.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పోకల వంశీ నాగేంద్ర మాధవ్ ఆదివారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలుకుగా అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు. సూపర్నెంట్ ఐ.వి.రామారావు స్వామివారి జ్ఞాపికను అందించారు.
ఆయనతోపాటు మండలంలో నాయకులందరూ పాల్గొన్నారు.

# మన ఊరు-మన జెండా' కార్యక్రమంలో పాల్గొన్న పి.వి.ఎన్ మాధవ్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలంలో ఆదివారం 'మన ఊరు-మన జెండా' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, వివిధ గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మాధవ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి డబుల్ ఇంజిన్ సర్కార్ గా పనిచేయడం వల్ల రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రం పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్, టీడీపీ నేత ముళ్లపూడి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు. కూటమి నేతలు సమన్వయంతో పాల్గొన్న ఈ కార్యక్రమానికి మండలంలో పార్టీ కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# సేవలో ముందున్న కాంగ్రెస్ బాధితురాలికి 10,000 ఆర్థిక సహాయం
## మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో పేదలకు అండగా కాంగ్రెస్



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 03**
మైనంపల్లి హనుమంతరావు స్పష్టమైన ఆదేశాల మేరకు, ప్రజల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధతను మరోసారి నిరూపిస్తూ, ఈరోజు ఉదయం వినాయక నగర్ డివిజన్‌లో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన 22 సంవత్సరాల అంగవైకల్యంతో బాధపడుతున్న మానసిక వికలాంగురాలు సంగీతకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.
ఈ సందర్భంగా పిట్టల నాగరాజు తరపున రూ. 5,000/-,
గుండ నిరంజన్ తరపున రూ. 3,000/-,
చిన్న తరపున రూ. 2,000/-
మొత్తం రూ. 10,000/- ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ తరపున బాధితురాలికి అందజేశారు.
ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ ముందుండే కాంగ్రెస్ పార్టీ, మాటల్లో కాకుండా చేతల్లో సేవ చేసే పార్టీ అని ఈ కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టమైంది.
ఈ కార్యక్రమంలో వినాయక నగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన విభాగం, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదలు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు అండగా నిలుస్తామని ఘనంగా ప్రకటించారు.

# దాంపూర్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం,
## ప్రారంభించిన దాంపూర్ సర్పంచ్ చేగొండ కొమురయ్య,

**జనసముద్రం న్యూస్ మే 3**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టు దాంపూర్ సర్పంచ్ చేగొండ కొమురయ్య అన్నారు, ఆదివారం రోజున దాంపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్టు, రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని



సూచించారు

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న ఐదు లారీలు మరియు ఒక జేసీబీ ను సీజ్ చేసిన జిల్లా పోలీసులు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 3:**
అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఆదివారం ఉదయం ఐదు లారీలు,ఒక జేసిబీ ను జిల్లా పోలీసులు సీజ్ చేయడం జరిగింది.పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలను,దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లారీ,బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలు మరియు ఒక జెసిబీను స్వాధీనం చేసుకున్నారు.ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత శాఖాధికారులతో సమన్వయం పాటిస్తూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పట్టుబడిన ఇసుక అక్రమ రవాణాదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం వేడుకలు ఎల్కతుర్తిలో ఘనంగా

- సమాజానికి అద్దం పట్టే బాధ్యత మీడియాదే: నిరంజన్ సిద్ధాంతి
- ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకం
- భయపడకుండా నిజాలు వెలుగులోకి తేవాలి
- నిష్పక్షపాత జర్నలిజంతోనే ప్రజల నమ్మకం
- రాజ్యాంగ హక్కులతో బాధ్యతాయుతంగా రిపోర్టర్ల సేవలు
- పారదర్శకత, నిజాయితీతో వార్తల ప్రసారం అవసరం
- పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు జర్నలిస్టుల పిలుపు





**ఎల్కతుర్తి, మే 3:(జనసముద్రం)**
ప్రపంచపత్రికాస్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వనవిహార్ పార్క్‌లో ఆదివారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పత్రికా ప్రతినిధులు, రిపోర్టర్లు, మీడియా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యతను చర్చించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పత్రికా రంగం సమాజానికి అద్దం పట్టే మహత్తర బాధ్యతను నిర్వర్తిస్తుందని తెలిపారు.సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటంలో మీడియా పాత్ర అపారమని, ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా ఒక వంతెనగా పనిచేస్తుందని వివరించారు.అలాగే, పత్రికా రంగంలో పనిచేసే ప్రతి రిపోర్టర్ రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వార్తల సేకరణలో నిజాయితీ, ప్రచురణలో పారదర్శకత, ప్రజల పట్ల నిబద్ధత ఉండాలని అన్నారు. ఎలాంటి ఒత్తిడులు, బెదిరింపులు ఎదురైనా నిజం చెప్పే ధైర్యం మీడియా వర్గాలకు ఉండాలని, అదే పత్రికా స్వేచ్ఛ సారాంశమని స్పష్టం చేశారు.సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు వెలుగులోకి తేవడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజల హక్కులను కాపాడడంలో పత్రికా రంగం ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. విలువలతో కూడిన జర్నలిజం అవసరం రోజురోజుకు పెరుగుతోందని, వాస్తవాలకు కట్టుబడి పని చేయడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కందుకూరి రాజన్న మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి జర్నలిస్టు బాధ్యత అని అన్నారు. ఉపాధ్యక్షులు చిర్ర ఉదయచందర్, రామోజ్ సతీష్ చారి మాట్లాడుతూ మీడియా నైతిక విలువలను కాపాడుకుంటూ సమాజానికి సేవ చేయాలని సూచించారు.ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి సదానిరంజన్ కార్యక్రమ నిర్వహణపై వివరాలు వెల్లడించారు.కోశాధికారి కందుకూరి మహేశ్వరాచారి, కార్యదర్శులు కొలిపాక సీనివాస్, జూపాక సీనివాస్, ప్రచార కార్యదర్శి నల్లా రాజిరెడ్డి, సభ్యులు బొంకూరి వంశీ, కర్రె తిరుపతి, నరిష్ బెజ్జంకి, ఎర్రొల్ల రాజబాబు, అడ్దూరి అనిల్, అంబాలా ప్రవీణ్, ఎర్రొల్ల సతీష్, చిలుముల ప్రమోద్, కంచర్ల సదానందం, అడ్దూరి శ్రీకాంత్, సుద్దాల జయప్రసాద్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.కార్యక్రమం ముగింపులో పత్రికా స్వేచ్ఛను పరిరక్షించేందుకు, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.మీడియా వర్గాలు నిజాయితీతో, ధైర్యంతో ముందుకు సాగితేనే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని స్పష్టంచేశారు.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐపీఎస్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ మే 3**
మహబూబాబాద్ జిల్లా లో నీట్ పరీక్షల సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన బందోబస్తును జిల్లా ఎస్పీ డా. పి. శబరీష్ ఐపీఎస్ పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎస్పీ డా.శబరీష్. ఐపీఎస్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ ఏజెన్సీ నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీగా పోలీసు భద్రత కల్పించామని తెలిపారు. పరీక్షా సామగ్రి, ప్రశ్నాపత్రాల రవాణాలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.
ఎస్పీ వెంట డిఎస్పీ తిరుపతి రావు, సీఐ అంజలి,పోలీసు అధికారులు, పరీక్ష నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

# మల్లెలమడుగులో కోతుల బెడదకు చెక్ సర్పంచ్ మచ్చ నరసరావు చొరవతో గ్రామానికి ఊరట.

**జనసముద్రం న్యూస్**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 3:**
అశ్వాపురం మండలం, మల్లెలమడుగు: ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలను వేధిస్తున్న కోతుల సమస్యకు మల్లెలమడుగు గ్రామ పంచాయతీ పాలకవర్గం చెక్ పెట్టింది. సర్పంచ్ మచ్చ నరసరావు ప్రత్యేక చొరవతో, పర్యవేక్షణలో కోతులను పట్టుకునే ప్రత్యేక బృందాన్ని నియమించి గ్రామంలో ముమ్మర చర్యలు చేపట్టారు.గ్రామంలో కోతుల బెడద కారణంగా ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ వెంటనే చర్యలు ప్రారంభించి, కోతులను నెట్టు వలల ద్వారా



కోతులకు నెట్ ఏర్పాటు చేసి దగ్గరుండి పట్టిస్తున్న మల్లెల మడుగు సర్పంచ్ మచ్చ నరసింహారావు.

పట్టించి, దూర ప్రాంతాల్లోని అటవీ ప్రాంతాల్లో విడిచిపెడుతున్నారు.ఈ చర్యల వల్ల గ్రామంలో కోతుల బెడద గణనీయంగా తగ్గి, ప్రజలకు ఉపశమనం కలగనుంది. గ్రామ ప్రజలు సర్పంచ్ మచ్చ నరసరావు తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.అలాగే గ్రామంలో మిగిలిన కోతులను కూడా ఇదే విధంగా జాగ్రత్తగా పట్టించి, అటవీ ప్రాంతాల్లో విడిచిపెడితే పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం అవుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి గ్రామ ప్రజల సమస్యను గుర్తించి తక్షణ చర్యలు తీసుకున్న పంచాయతీ పాలకవర్గాన్ని ప్రజలు బహిరంగంగానే ప్రశంసిస్తున్నారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు
## గులాబీ గూటికి కాంగ్రెస్,బీజేపీ నాయకులు


**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన గ్రామ నాయకులు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలకు చెందిన పలువురు కీలక నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఘనస్వాగతం పలికిన పైళ్ల శేఖర్ రెడ్డి.భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నివాసంలో గూడూరు గ్రామ మాజీ ఎంపిటిసి తోర్పునూరి స్వప్న రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.పార్టీలోకి వచ్చిన నాయకులకు పైళ్ల శేఖర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన ముఖ్య నాయకులు తొర్రి కిషన్ రావు,మర్రి ప్రకాష్ రెడ్డి,మహమ్మద్ హైమద్,అంకర్ల శేఖర్ ముదిరాజ్, నోముల రాంరెడ్డి,తొర్రి బాలయ్య, తిరుమణి రామకృష్ణ గౌడ్,దుబ్బాక కృష్ణ గౌడ్,మేకల శ్రావణ్ గౌడ్,తొర్రి హరీష్,చింతల పాండు,నరూరి బాలకృష్ణ,గుగులోతురమేష్,గుగులోతునరసింహారాజు,దుబ్బాక రామకృష్ణ గౌడ్,పడిగం మనోజ్,గడ్డం సాయి గణేష్ రెడ్డి,కౌడ ప్రభాకర్,జైట్ట వెంకటేష్,బింగి వెంకటేష్,శివకోటి పూర్ణాచారి తదితరులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..
కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు,నాయకులు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారు.భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి పునరంకితమవుతూ,కార్యకర్తలకు ఎల్లప్పుడూ



అండగా ఉంటాం" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పానుగంటి నరసింహాచారి,బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం నాయకులు తొర్రి హరికృష్ణ,సీనియర్ నాయకులు నోముల నరసింహారెడ్డి,మర్రి కర్ణాకర్ రెడ్డి,దంతూరి శ్రీనివాస్ గౌడ్,కొంతం కొండల్ రెడ్డి,కౌడ్ ప్రభాకర్ కురుమ,శివకోటి మాధవాచారి,బిఆర్ఎస్ గ్రామ నాయకులు తాటిపాముల శ్రీకాంత్,దవాడి మహేష్,బండిరాల వంశీ,మచ్చ ఉమేష్ గౌడ్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 3:**
అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు గద్దె దుర్గ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుక్కాని మధుసూదన్ రెడ్డి, లంకమల్ల కొండలరావు, ఏనుగు కృష్ణారెడ్డి, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీను, ఓబిలినేని శ్రీలత, పర్శబోయిన రాధాకృష్ణ, తూము వీరరాఘవులు, కొండాబత్తుల ఉపేందర్, బచ్చు వెంకటరమణ, బరాజు సంపత్, మాచిరెడ్డి వెంకటరెడ్డి, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇకపై ఎక్కడి నుంచైనా నేర సమాచారం.

**నెల్లూరు, మే 3, జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి.**
నేర సమాచారం చిటికె లో తెలిసిపోయేలా కార్యాచరణ జరుగుతుంది. జిల్లాలో పోలీస్ స్టేషన్లన్నింటిని క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టం ( సీసీటీఎన్ఎస్ ) కిందకు తీసుకొని వచ్చి నేర సమాచారాన్ని పక్కాగా నమోదు చేయనున్నారు. సీసీటీఎన్ఎస్ ఈ గవర్నెన్స్ ప్రాజెక్టును జిల్లా పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకొని రానంది. పాత రికార్డులను డిజిటిలైజేషన్ చేయనున్నారు. ఎస్పీ అజిత వేజెండ్ల సైతం స్టేషన్ రైటర్లకు, సీసీటీఎన్ఎస్ ఆపరేటర్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు.




## మొగల్తూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసిన డిఎస్పీ ఎం సుధాకర్



**మొగల్తూరు మే 3 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండల పరిధిగల పోలీస్ స్టేషన్‌ను నరసాపురం డీఎస్పీ ఎం సుధాకర్ ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పలు రికార్డులు, కేసుల నమోదు విధానం, సిబ్బంది హాజరు వివరాలు, భద్రతా ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.
తనిఖీ అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌లో నిర్వహణ పద్ధతులు సక్రమంగా ఉండాలని, ప్రజలకు అందించే సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ఉండాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సమయానికి నమోదు చేసి, విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.
అలాగే స్టేషన్ పరిధిలో చట్టం మరియు శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరతగతిన పరిష్కరించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.
ఈ తనిఖీలో స్టేషన్ రెండవ ఎస్సై కేత నాగేశ్వరరావు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి ట్రాక్టర్ స్వాధీనం
## ఇసుక అక్రమ రవాణ పై ఉక్కుపాదం ఎస్సై నరసింహారావు



**ఎల్కతుర్తి, మే 03:(జనసముద్రం)**
ఎల్కతుర్తి మండలంలోని జీల్గుల గ్రామ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఉన్నతాధికారుల ఎస్సై నరసింహారావు ఆదేశాల మేరకు ఆదివారం మధ్యాహ్నం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ వి. శంకర్ సిబ్బందితో కలిసి గస్తీ నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో జీల్గుల గ్రామ బస్ స్టాప్ వద్ద యూఖీణ1659/ుజ03జు=1987 నంబరు గల ట్రాక్టర్‌పై ఒక వ్యక్తి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వాహనాన్ని ఆపి విచారించగా, డ్రైవర్ బండి రమేష్ (32), జీల్గుల గ్రామానికి చెందినవాడిగా వెల్లడించాడు. అతను జీల్గుల గ్రామ వాగు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా సుమారు రూ. 3,000 విలువైన ఇసుకను ట్రాక్టర్‌లో లోడ్ చేసి తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ మేరకు ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో వాంగ్మూలం నమోదు చేసి, రికవరీ పంచనామా రూపొందించారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని, ఇసుకతో కూడిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సాయంత్రం 4:30 గంటలకు పోలీస్ స్టేషన్‌కు తరలించి, చట్టపరమైన చర్యల కోసం కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ వి. శంకర్ తెలిపారు.

**పోలీసుల హెచ్చరిక:**
అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల

- ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్చి ఆర్థిక ఇబ్బందులు పడొద్దు
- ప్రైవేట్ పాఠశాల బస్సు గ్రామంలోకి రాకూడదు
- ఇంటర్ చదివిన వాళ్లు ఇంటి దగ్గర ఉండకూడదు
- సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్





**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తూ...ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన వస్తువులు గాని,పుస్తకాలు గాని బోధన విధానం గాని,ఏ విధంగా ఉండాలని తల్లిదండ్రుల సలహాలు సూచనలు స్వీకరిస్తూ,ప్రైవేటు పాఠశాలలో పిల్లల్ని చేర్పిస్తూ ఆర్థిక భారం మోయొద్దని తెలియజేస్తూ బడిబాట నిర్వహించాము.
ఈ సందర్భంగా సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ మాట్లాడుతూ....
1.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచుతూ,2. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా... ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన, ఉపయోగకరమైన వస్తువులను సమకూర్చే విధంగా,3. విద్యార్థుల తల్లిదండ్రులు ఇష్టం లేకున్నా,పక్కవారిని చూసి ఆర్థిక భారం ప్రైవేట్ స్కూల్లో పిల్లలను చేర్పిస్తూ చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. 4. ఇవన్నీ తీర్చడానికి త్వరలో గూడూరు విద్యావేదిక ఇందులో (విద్య–ఉపాధి) (ప్రైవేటు స్కూలు బస్సు ఊరిలోకి రాకూడదు. ఇంటర్ చదివిన వాళ్లు ఇంటి దగ్గర ఉండకూడదు) అంశాలతో విద్యావేదికను ఏర్పాటు చేసి అందులో గూడూరు గ్రామంలో పాఠశాల ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న అందరి లిస్టు తీసుకున్నామన్నారు. ఆయా రంగాలలో రంగాలలో సక్సెస్ అయినటువంటి వారి సలహాలు,సూచనలు కెరీర్ గైడెన్స్,పేద పిల్లల చదువుల కోసం ఆర్థిక వనరులు ఏ విధంగా సమకూర్చాలి. మనబడి కోసం మనం విలేజ్ కాన్సెప్ట్ గూడూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ బోయపల్లి నరసింహారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ జ్యోతి మరియు పాఠశాలఉపాధ్యాయురాలు,ప్రైవేట్ ఉపాధ్యాయులు,, ఆయమ్మ,గ్రామంలో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారు.

## నూకల రామ్ చరణ్‌కు అభినందనలు ఏనుగు సుదర్శన్ రెడ్డి


- తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమ స్థానం సాధించిన ప్రతిభావంతుడు
- సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణకు సిద్ధం
- యువతకు ఆదర్శంగా నిలిచిన అవుషాపూర్ యువకుడు
- రామ్ చరణ్ విజయంపై గ్రామంలో ఆనంద వాతావరణం
- తల్లిదండ్రుల కృషి, మద్దతే విజయానికి బలమైన పునాది
- ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రత్యేక అభినందనలు



**జనసముద్రం న్యూస్ / ఘట్కేసర్ మండల ప్రతినిధి:**
ఘట్కేసర్:–స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ ఎస్ సి) నిర్వహించిన సిజిఎల్ 2025 పరీక్షల్లో జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్ సాధించి,తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రథమ స్థానం పొందిన అవుషాపూర్ గ్రామానికి చెందిన నూకల రామ్ చరణ్ అరుదైన ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఆయన సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఆప్షన్ తీసుకుని బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది. రామ్ చరణ్ సాధించిన ఈ విజయంపై గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తూ,ఆయనను అభినందించారు. కష్టపడి చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని యువతకు ఆయన ఆదర్శంగా నిలిచారని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా రామ్ చరణ్‌ను అభినందిస్తూ,"మనగ్రామానికి,మననియోజకవర్గానికి జాతీయ స్థాయిలో పేరు తీసుకురావడం గర్వకారణం. యువత అందరూ రామ్ చరణ్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి" అని అన్నారు. అలాగే ఈ విజయానికి ప్రేరణగా నిలిచిన వారి తల్లిదండ్రులు నూకల సూర్య వెంకట సత్యప్రసాద్,ఫణిత ని కూడా ప్రత్యేకంగా అభినందించారు.
కుటుంబం ఇచ్చిన మద్దతు,పట్టుదలతో సాధించిన ఈ విజయం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు మచ్చేందర్ రెడ్డి,మహేష్,వెంకటేష్ తదితరులు పాల్గొని రామ్ చరణ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా ముగిసిన శ్రీవారి వైశాఖ మాస బ్రహ్మోత్సవాలు.

- శయన శ్రీ మహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు.
- అట్టహాసంగా చూర్ణోత్సవం, ద్వాదశ కోవెల ప్రదక్షిణలు.



శయన మహావిష్ణువు అవతారంలో స్వామివారు.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైశాఖ మాస బ్రహ్మోత్సవాల్లో ఆదివారం జరిగిన విశేష కార్యక్రమాలతో ముగిశాయి. శయన శ్రీ మహావిష్ణువు అలంకారలో శ్రీవారు. స్వామి వారు ఆలయ ముఖా మండపంలో ఆదివారం తెల్లవారు జాము నుంచి శ్రీ శయన మహావిష్ణువు స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. స్వామి వారు రోజుకో అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఎనిమిదవ రోజు అలంకారంలో ఉన్న స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ అలంకారం భక్తుల్ని ఎంతో ఆకట్టుకుంది. ముందుగా శ్రీవారి గ్రామోత్సవాన్ని తొళక్క వాహనంపై క్షేత్ర పురవీధుల్లో అట్టహాసంగా జరిపారు.

**చూర్ణోత్సవం, వసంతోత్సవం.**
ఉదయం ఆలయంలో పడమర గోపురం వద్ద నిత్యార్చన, నిత్య హోమాలు వేద పారాయణలు నిర్వహించారు. అనంతరం చూర్ణోత్సవం, వసంతోత్సవాన్ని వేద పండితులు అంగరంగ వైభవంగా చేశారు. శ్రీవారిని, అమ్మవార్లను ఉంచి ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులు ఇచ్చారు .అనంతరం వసంతాలను మంత్రోచ్చారణల నడుమ శ్రీవారికి సమర్పించి భక్తులకుఅందజేశారు. తుళక్కం వాహనంపై శ్రీవారి పురవీధులలో గజ, అశ్వముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు భక్తులపై వసంతాన్ని తిలకించారు.

**ద్వాదశ కోవెల ప్రదక్షిణలు**
రాత్రి ఆలయంలో 12 రకాలు వాయిద్యాలు 12 రకాల పిండి వంటల ఆరగింపులతో భక్తజన సంద్రోహంతో ద్వాదశ కోవెల ప్రదక్షిణలు వైభవంగా జరిగాయి. శ్రీ స్వామివారి ఉభయ దేవేరులతో తొళక్కంవాహనంపైపుష్పాలంకారాలతోఆసినులయ్యారు. భక్తులు ,అధికారులు స్వామివారి వాహనాన్ని ఆలయంలో 12 సార్లు ప్రదక్షిణాలు చేయించారు. ఒక్కోప్రదక్షణ ఒక్కో రకం వాయిద్యంతో, ఒక్కో పిండి వంట నైవేద్యాంతో ఘనంగా జరిగింది అనంతరం శ్రీవారి పుష్ప యాగోత్సవ సేవను అర్చకులు అత్యంత వైభవంగా జరిపారు. ఉదయం భజనలు, భక్తి రంజని, కూచిపూడి నృత్య ప్రదర్శన, నాద స్వరకచేరి, హరికథ . నృత్య ప్రదర్శనలు భక్తుల ఎంతో అలరించాయి. వీటితో బ్రహ్మోత్సవాలు ఆలయంలో పరిసమాప్తమయ్యాయి. బ్రహ్మోత్సవాలుపురస్కరించుకని ఆలయంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. నేటి నుంచి ఆలయంలో నిత్యార్ధిత కళ్యాణాలు ,ఆర్జిత సేవలను పునరుద్ధరిస్తామని ఆలయ ఈవో వి.త్రినాధరావు తెలిపారు.

